కనుల పండువగా రామయ్య కల్యాణం

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, డిసెంబర్ 1: భద్రాచలం సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఆదివారం అర్చకులు అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణపు ష్పాలతో అర్చన జరిపారు. అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకంలో పాల్గొన్న భక్తులు మురిసిపోయారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను ప్రాకార మండపంలో శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు.

ఎయిడ్స్‌పై అవగాహన అవసరం

ర్యాలీని ప్రారంభిస్తున్న జడ్జి భానుమతి

చుంచుపల్లి, డిసెంబర్ 1: ఎయిడ్స్‌పై అందరికీ అవగాహన అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా ఆదివారం పాత డిపో కొత్తగూడెం నుంచి భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ వరకు ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. రైల్వే స్టేషన్ ఆవరణలో అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు అందరూ కృషి చేయాలన్నారు. డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ నిరంజన్, న్యాయవాది రాజమల్లు పాల్గొన్నారు.

మణుగూరు టౌన్, డిసెంబర్ 1: ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా మణుగూరు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్లు శివకుమార్, నిశాంత్‌రావు మాట్లాడుతూ.. ఎయిడ్స్‌తో పెరుగుతున్న కేసులు ఆందోళన కలిగిస్తున్నాయని, చైతన్యమే ఔషధం, అంతమవ్వాలి రోగం అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ర్యాలీ అనంతరం ఎయిడ్స్ వ్యాప్తి నివారణపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు.

దేవాలయాల్లో న్యాయమూర్తి ప్రత్యేక పూజలు

పూజలు చేస్తున్న న్యాయమూర్తి శ్రీనివాసరావు

అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 1: మండల కేంద్రంలోని బాలాజీ వేంకటేశ్వరస్వామి, శ్రీభ్రమరాంబ సమేత శ్రీమల్లి ఖార్జున స్వామి ఆలయాల్లో జిల్లా ఆరో అదనపు సత్తుపల్లి న్యాయమూర్తి ఎం. శ్రీనివాసరావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పురోహితులు న్యాయమూర్తి దంపతులకు వేదమంత్రాలతో ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ మేనేజర్ వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

పుట్‌పాత్‌లను ఆక్రమిస్తున్న వ్యాపారులు

పుట్‌పాత్‌ను ఆక్రమించి వ్యాపారం చేస్తున్న దృశ్యం

బూర్గంపహాడ్, డిసెంబర్ 1: మండలంలోని పారిశ్రామిక ప్రాంతమైన సారపాకలో వ్యాపారులు పుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తున్నారు. సారపాక–భద్రాచలం ప్రధాన రహదారితో పాటు సారపాక–ఇరవెండి రహదారిలో వ్యాపారులు పుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పుట్‌పాత్‌లపైనే వ్యాపారం నిర్వహిస్తున్నారు. పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేసినా వ్యాపారుల్లో ఎలాంటి మార్పు రావడంలేదు. ఈ విషయంపై పంచాయతీ అధికారులు సీరియస్‌గా దృష్టి సారించి పుట్‌పాత్ వ్యాపారాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని పారిశ్రామిక ప్రాంత ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

రైతులను ముంచుతున్న దళారులు

బూర్గంపహాడ్, డిసెంబర్ 1: మండలంలో మార్కెటింగ్ శాఖ నిద్రావస్థలో ఉందని, ఏజెన్సీ ప్రాంత రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ధాన్యం, పత్తి, మిర్చి వ్యాపారులు రైతులను నిండా ముంచుతున్నారని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు డి.పున్నంచంద్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. అధికారులు రైతులకు జరుగుతున్న అన్యాయంపై పట్టించుకోవడంలేదని, ఎలాంటి లైసెన్సులు లేకుండా దళారులు రైతులను మోసం చేస్తున్నారన్నారు. ఏజెన్సీలో జరుగుతున్న చీకటి వ్యాపారాన్ని, దళారీ వ్యవస్థను అరికట్టాలని డిమాండ్ చేశారు.

కనకదుర్గమ్మకు పంచామృతాభిషేకాలు

దుమ్ముగూడెం, డిసెంబర్ 1: మండల కేంద్రమైన లక్ష్మీనగరంలో కొలువైన కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారికి అర్చకులు రాజగోపాలాచార్యులు ఆదివారం విశేష పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని విశేష అలంకరణ చేయగా భక్తులు దర్శించి పూజలు నిర్వహించారు.

జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో సన్మానం

బూర్గంపహాడ్, డిసెంబర్ 1: బూర్గంపహాడ్‌కు చెందిన అబ్దుల్ అలీంబాయ్ ఐటీసీ పీఎస్‌పీడీలో 36 ఏళ్లుగా పనిచేసి పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో అబ్దుల్ అలీమ్‌ను బాధ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అబ్దుల్ బాసిత్, మహిమూద్‌ఖాన్, కనకమేడల హరిప్రసాద్, సానికొమ్ము శంకర్‌రెడ్డి, యారం పిచ్చిరెడ్డి, గోనె రామారావు, వెంకటేశ్వర్లు, ఇషాక్, జహీర్‌పాషా, సైదుద్దీన్, షేక్ అబ్దుల్, ఇమ్రాన్, సిలార్, జహూర్, హఫీజ్, ఇబ్రహీం పాల్గొన్నారు.

సాంస్కృతిక మండలి చైర్‌పర్సన్‌కు సన్మానం

వెన్నెలను సన్మానిస్తున్న మద్దెల

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 1: తెలంగాణ సాంస్కృతిక మండలి చైర్‌పర్సన్‌గా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన ప్రజాయుద్ధ నౌక గద్దర్ కుమార్తె గుమ్మడి వెన్నెలను హైదరాబాద్‌లోని ఆమె చాంబర్‌లో జిల్లాకు చెందిన కళాకారుడు డాక్టర్ మద్దెల శివకుమార్ ఆదివారం సన్మానించారు. పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

కలెక్టర్ జితేష్ వి పాటిల్

పాల్వంచ రూరల్, డిసెంబర్ 1: మైసూర్‌లోని బృందావన్ గార్డెన్‌లాగా కిన్నెరసాని పర్యాటక ప్రాంతాన్ని తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన కిన్నెరసానిని ఆయన ఆదివారం సందర్శించారు. డీర్ పార్క్ గేట్ వద్ద పరిసరాలను, చిల్డ్రన్స్ పార్క్, రిఫ్రెష్ ఏరియా తదితర ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించారు. అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ.. ఇక్కడకు వచ్చే పర్యాటకులు పూర్తి ఆహ్లాదకరంగా గడిపేలా ఏమేమి, ఎలా చేయవచ్చో ప్రణాళికలతో నివేదికను వెంటనే పంపాలని ఆదేశించారు. డీర్ పార్క్, డ్యామ్ సందర్శించేందుకు ఎక్కువమంది పర్యాటకులు వస్తున్నందున వారికి వసతి, ఇతరత్రా సౌకర్యాలు కల్పిస్తే పూర్తి ఆనందానుభూతి పొందుతారని అన్నారు. ముఖ్యంగా గేటు వద్ద ఆకర్షణీయమైన బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. డ్యామ్ దిగువ నుంచి డీర్ పార్క్ గేటు వరకు వెదురు తొట్టెలలో విహరించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కాలువపై కొన్నిచోట్ల వెదురుతో వంతెనలు నిర్మించాలన్నారు. మహిళలకు, పురుషులకు వేర్వేరుగా మరుగుదొడ్లు, ప్రత్యేక మంచినీటి సదుపాయాలు కల్పించాలన్నారు. పర్యాటకులు తమ కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసేందుకు ఉన్న షెడ్డుకు మెష్ ఏర్పాటు చేస్తే కొతుల బెడద ఉండదని అన్నారు. చిల్డ్రన్స్ పార్కులో ఉయ్యాల, జారుడు బల్లలకు మరమ్మతులు చేయించి, రంగులు వేయించాలని అన్నారు. డ్యామ్ పైన పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. మైసూర్‌లోని బృందావన్ గార్డెన్‌లో సందర్శకులను ఆకట్టుకునే అనేక ఏర్పాట్లు ఉన్నాయన్నారు. దాని మాదిరిగానే కిన్నెరసానిని కూడా తీర్చిదిద్దాలని ఆదేశించారు. డ్యామ్ సైట్ అధికారులు రామకృష్ణ, సురేష్, ఇన్‌చార్జ్ ఎంపీడీవో నారాయణ, ఆర్ఐ హచ్చా, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

మైసూర్ బృందావన్ గార్డెన్‌లాగా..
'కిన్నెరసాని'ని తీర్చిదిద్దాలి

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

పాడి పశువుల పెంపకానికి చేయూత

బూర్గంపహాడ్, డిసెంబర్ 1: పాడి పశువుల పెంపకానికి మరింత చేయూత అందిస్తామని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో పీవీ నర్సింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం, జిల్లా పశుసంవర్ధకశాఖ సంయుక్తంగా జాతీయ సేవా పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని ఆయన జిల్లా పశువైద్యాధికారి బి.పురంధర్, పశువైద్య కళాశాల డీన్ ఎం.శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పాడి పశువుల పెంపకం కొంచెం కష్టమైనప్పటికీ పాడిరైతులకు అధిక లాభాలు తెచ్చిపెడుతుందన్నారు. ప్రభుత్వం పాడి రైతులకు ఎన్నో రకాల ప్రోత్సాహకాలు అందిస్తుందని, ప్రధానంగా ఉపాధి హామీ పథకంలో పశువుల షెడ్లకు, మేత పెంపకానికి అత్యంత ప్రాధాన్యమిస్తుందని, సబ్సిడీ పథకాలను ప్రవేశపెడుతుందని, జిల్లాలో పాడి సంపదను పెంచేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. పాడి పశువులకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని, గ్రామాల్లో వాటిని మరింత విస్తరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పశువైద్య శిబిరాల ఏర్పాటుతో రైతులకు అవగాహనతో పాటు పశువుల వ్యాధులకు చికిత్స అందుతుందన్నారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు, సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని పాడిసంపదను పెంపొందించుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామంలో అధిక పాలనిచ్చే పశువుల పోటీలు, దూడల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. శిబిరంలో 31 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స, 28 చూడి నిర్ధారణ పరీక్షలు, 314 పశువులకు సాధారణ, 7 పశువులకు శస్త్రచికిత్సలు నిర్వహించారు. కార్యక్రమంలో పశుగణాభివృద్ధి అధికారి కిశోర్, సహాయ సంచాలకులు సత్యప్రసాద్, రవీంద్రనాథ్ ఠాగూర్, ఎంపీడీవో జమలారెడ్డి, మండల పశువైద్యాధికారి బాలకృష్ణ, రాజేందర్, జాతీయ సేవాపథకం ప్రోగ్రామ్ అధికారి వంశీకృష్ణ, రాజశ్రీ, కళాశాల వైద్యబృందం లత, అమృతకుమార్, సురేష్, అలెగ్జాండర్, అశోక్, శ్రీనివాస్, రమేష్, హనుమంతరావు, శివజ్యోతి, తేజ, అరుణ, యశస్విని, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్

భద్రాచలం, డిసెంబర్ 1: భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన దర్బార్ 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరుగుతుందని, అన్నిశాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు.

జూదరులు అరెస్ట్

అశ్వారావుపేట, డిసెంబర్ 1: కోడి పందేలు ఆడుతున్న జూదరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని దురదపాడు గ్రామ సమీపంలో ఆదివారం కోడి పందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎస్సై యయాతి రాజు దాడి చేసి నలుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.వెయ్యి నగదు, 2 కోడి పుంజులను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

అశ్వారావుపేట, డిసెంబర్ 1: పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి పలువురిని అదుపులోకి తీసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని నారాయణపురంలో ఆదివారం కొందరు పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న ఎస్సై యయాతి రాజు సిబ్బందితో దాడి చేశారు. దాడిలో ఇద్దరిని అదుపులోకి తీసుకోగా మరో ఆరుగురు పరారయ్యారు. రూ.5 వేలు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇంకా కేసు నమోదు కాలేదని ఎస్సై తెలిపారు.

భద్రాద్రి ఆలయంలో ప్రజాపాలన ఉత్సవాలు

భద్రాచలం, డిసెంబర్ 4: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆదివారం ప్రజాపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఆదివారం నుంచి 9వ తేదీ వరకు ఆలయంలో రోజుకో కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ ఈవో రమాదేవి తెలిపారు.

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మాట్లాడుతున్న దమ్మాలపాటి వెంకటేశ్వరరావు

ఇల్లెందు, డిసెంబర్ 1: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పట్టణ ప్రజలందరూ సహకరించాలని ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం ఇల్లెందు ప్రభుత్వ హాస్పిటల్లో పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మేనేజర్ అంకుషావలి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, ప్రభుత్వాసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డికి జాతీయ అవార్డు

అవార్డు అందుకుంటున్న జగన్మోహన్‌రెడ్డి

మణుగూరు టౌన్, డిసెంబర్ 1: మణుగూరుకు చెందిన శ్రీ విద్యాభ్యాస పాఠశాల నిర్వాహకుడు బండ జగన్‌మోహన్‌రెడ్డికి బహుజన సాహిత్య అకాడమీ అత్యంత ప్రతిష్టాత్మక బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డును ఆదివారం అందజేశారు. హైదరాబాద్‌లోని నాచారంలో ఉన్న అకాడమీ కార్యాలయంలో ఈ మేరకు బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు.

ఘనంగా అయ్యప్ప ఇరుముడి

అయ్యప్ప ఇరుముడి కార్యక్రమంలో మలధారులు

చండ్రుగొండ, డిసెంబర్ 1: మండల పరిధిలోని దామరచర్ల గ్రామంలో అయ్యప్ప మాలధారుల ఇరుముడి భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఆదివారం గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పనామ స్మరణతో ఆ ప్రాంగణం అంతా మార్మోగింది. అనంతరం భక్తులకు, గ్రామస్తులకు అన్నదానం నిర్వహించారు. ఇరుముడి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

భద్రాచలం, డిసెంబర్ 1: విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో తోటమళ్ల రమ అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.

అమావాస్య పూజలు

పూజలు చేస్తున్న భవానీమాలదారులు

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 1: మండల పరిధిలోని నారంవారిగూడెం కాలనీలో శ్రీమేల్‌ముత్తూర్ విజయభవానీ అమ్మవారి ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి అమావాస్యకు ద్వారం తెరిచి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఈ ఆలయం ప్రత్యేకత. ఆలయ నిర్వాహకులు గేదల విష్ణుమూర్తి, సురేష్, ఆనంద్ పాల్గొన్నారు.

మండలస్థాయి వ్యాసరచన పోటీలు

టేకులపల్లి, డిసెంబర్ 1: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైన ఎన్ గీతను ఎంఈవో ఏ. జగన్ అభినందిందిచారు. పాఠశాల హెచ్ఎం మెరుగు శ్రీనివాస్, టీచర్ మంద బాబురావు అభినందించారు.

దమ్మపేట, డిసెంబర్ 1: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ప్రజాపాలన విజయోత్సవ వేడుకల్లో భాగంగా ఎంఈవో కీసరి లక్ష్మి ఆధ్వర్యంలో 9, 10 తరగతుల విద్యార్థులకు పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారిని 2న జరిగే జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లిలో కంటి వైద్యశిబిరం

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 1: మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో పాల్వంచ ఇండియన్ ఐకేర్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 70 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది అక్షయ, జగదీష్, అఖిల్ పాల్గొన్నారు.

కేజీబీవీలో దరఖాస్తుల ఆహ్వానం

ఆళ్ళపల్లి, డిసెంబర్ 1: మండల పరిధిలోని అనంతోగు గ్రామంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో బోధించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్ఓ.బానోత్ సరోజిని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఆర్‌టి హిందీ, ఎస్ఆర్‌టీ ఫిజిక్స్, పీజీ ఎస్ఆర్‌టీ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు కావాలని, అర్హులైన వారు ఈ నెల 2,3 తేదీల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న బత్తుల వెంకటేశ్వర్లు

బూర్గంపహాడ్, డిసెంబర్ 1: భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి, భవన నిర్మాణ కార్మిక పెయింటర్ల సంఘం గౌరవ సలహాదారు బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం సారపాకలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో చేస్తామని హెచ్చరించారు.

భద్రాద్రికి చేరిన గోవిందరెడ్డి పాదయాత్ర

భద్రాచలం, డిసెంబర్ 1: ఆంధ్రప్రదేశ్‌లోని గ్రేటర్ విశాఖ 69వ వార్డు కార్పొరేటర్, మాజీ ఎంబీసీ చైర్మన్ కాకి గోవిందరెడ్డి చేపట్టిన పాదయాత్ర ఆదివారం భద్రాచలం చేరుకుంది. నాడు చంద్రబాబును జైల్లో పెట్టడంతో ఆయన విడుదలైతే పాదయాత్రగా రామయ్యను దర్శించుకుంటానని మొక్కుకున్నాడు. మొక్కు చెల్లించుకునేందుకు డిసెంబర్ 20న చేపట్టిన పాదయాత్ర ఆదివారానికి భద్రాచలం చేరుకుంది. మొక్కు చెల్లించుకొని రామాలయంలో పూజలు నిర్వహించారు.

బీఆర్ఎస్ నాయకులకు అపూర్వ స్వాగతం

బీఆర్ఎస్ నాయకుల ర్యాలీ

చర్ల, డిసెంబర్ 1: మండల కేంద్రంలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ మండల విస్తృతస్థాయి సమావేశానికి వచ్చిన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం బీఆర్ఎస్ అధ్యక్షులు తాతా మధు, రేగా కాంతారావుకు మండల నాయకులు ఘనస్వాగతం పలికారు. తేగడ గ్రామం నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. నాలుగు కిలోమీటర్ల వరకు సాగిన ర్యాలీలో జై కేసిఆర్, జై బీఆర్ఎస్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో వేలాదిమంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సింగరేణిలో 99 శాతం ఉత్పత్తి

కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 1: సింగరేణి సంస్థ, నవంబర్ నెలలో నిర్దేశిత 63,72,500 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికిగాను 63,10,733 టన్నులు (99 శాతం) సాధించింది. 2024–25 ఆర్థిక సంవత్సరంలో భారీ వర్షాలు, ఎన్నికల కారణంగా బొగ్గు ఉత్పత్తికి తీవ్ర ఆటంకం ఏర్పడింది. నవంబర్‌లో సాధించిన బొగ్గు ఉత్పత్తి వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తగూడెం ఏరియా 12,65,500 టన్నులకుగాను 13,73,482 (109 శాతం), ఇల్లెందు ఏరియా 3,02,000 టన్నులకుగాను 4,81,830 (160 శాతం), మణుగూరు ఏరియా 11,58,500 టన్నులకుగాను 11,91,235 (103 శాతం), బెల్లంపల్లి ఏరియా 2,50,000 టన్నులకుగాను 3,38,613 (135 శాతం), మందమర్రి ఏరియా 3,12,500 టన్నులకుగాను 1,88,851 (60 శాతం), శ్రీరాంపూర్ ఏరియా 5,75,200 టన్నులకుగాను 5,04,105 (88 శాతం), ఆర్జీ1 ఏరియా 4,51,700 టన్నులకుగాను 4,65,234 (103 శాతం), ఆర్జీ2 ఏరియా 10,39,000 టన్నులకుగాను 8,01,708 (77 శాతం), ఆర్జీ3 ఏరియా 5,68,000 టన్నులకుగాను 5,61,976 (99 శాతం), అడ్రియాలా ప్రాజెక్ట్ 8400 టన్నులకుగాను 22,888 (272 శాతం), భూపాలపల్లి ఏరియా 4,41,700 టన్నులకుగాను 3,80,811 (86 శాతం) సాధించాయి. సంస్థ వ్యాప్తంగా మొత్తం 63,72,500 టన్నులకుగాను 63,10,733 (99 శాతం) బొగ్గు ఉత్పత్తి వచ్చింది.

జూనియర్ ఫారెస్ట్ అసిస్టెంట్ పోస్టులకు రాత పరీక్ష

కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 1: సింగరేణిలోని జూనియర్ ఫారెస్ట్ అసిస్టెంట్ (టీ అండ్ ఎస్ గ్రేడ్–ఈ) పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేసేందుకు ఆదివారం సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కాలేజీలో రాత పరీక్షను అధికారులు నిర్వహించారు. 12 పోస్టులకుగాను అర్హులైన 542 మంది హాల్ టికెట్లు అందుకున్నారు. వీరిలో 469 మంది హాజరయ్యారు. పర్సనల్ జీఎం శ్రీనివాసరావు, విజిలెన్స్ జీఎం ప్రసాదరావు పర్యవేక్షించారు. డీజీఎం (పర్సనల్) వేణుగోపాలరావు, పర్సనల్ మేనేజర్ ప్రకాశరావు, విజిలెన్స్ ఆఫీసర్లు షకీర్ మొహినుద్దీన్, నాగేశ్వరరావు, జాకీర్ హుస్సేన్, ప్రిన్సిపాల్ చింతా శారద పాల్గొన్నారు.

రాసూరి శంకర్‌కు 'కార్మిక రత్న' అవార్డు

రామవరం, డిసెంబర్ 1: సింగరేణి కొత్తగూడెం ఏరియా కార్మికుడు, ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ సింగరేణి బ్రాంచి అధ్యక్షుడు, సింగరేణి కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం రాసూరి శంకర్‌కు 'కార్మిక రత్న' అవార్డును బహుజన సాహిత్య అకాడమీ ప్రకటించింది. అవార్డు ప్రదానోత్సవ ఆహ్వాన పత్రాన్ని ఆయనకు ఆదివారం హైదరాబాద్‌లో అకాడమీ బాధ్యుడు నల్ల రాధాకృష్ణ అందించారు.

ట్రాక్టర్ డ్రైవర్‌పై దాడి

పాల్వంచ రూరల్, డిసెంబర్ 1: ట్రాక్టర్ డ్రైవర్‌పై దాడి ఘటనలో ముగ్గురిపై కేసు నమోదైంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు.. నాగారం కాలనీకి చెందిన బోడా చంటి, శనివారం రాత్రి రంగాపురం ఇసుక ర్యాంపు సమీపంలో ఉన్న కూలీలను తీసుకొచ్చేందుకు తన ట్రాక్టర్‌తో వెళ్లాడు. అక్కడ అతడిపై రంగాపురానికి చెందిన ముగ్గురు అకారణంగా కొట్టారు. చంటి ఫిర్యాదుతో నిందితులు నూనావత్ రఘురాం, బానోత్ విజేందర్, బానోత్ సుమన్‌లపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

పాల్వంచ, డిసెంబర్ 1: తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) మండల 11వ మహాసభ మండల అధ్యక్షుడు రాంబాబు అధ్యక్షతన ఆదివారం పాల్వంచలో జరిగింది. అధ్యక్షుడిగా ఆకుల విజయభాస్కర్, ప్రధాన కార్యదర్శిగా యాకూబ్ పాషా, ఉపాధ్యక్షులుగా వెంకన్న, సత్యశ్రీ, కోశాధికారిగా నరసింహారావు, కార్యదర్శులుగా హరిసింగ్, రాజులు, సోమ్లా, శ్రీను, మట్టూరి శ్రీనివాసరావు, కవిత, జయలక్ష్మి, వెంకటేశ్వర్లు, బాల్య, బాలు, అంబికాజాదవ్, మాధవి, పి.మాధవి, ప్రేంకుమార్, ఆడిటర్‌గా కోటేశ్వరరావు, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్‌గా వీటీఆర్ మోహన్‌రావు, సోషల్ మీడియా కన్వీనర్‌గా హరిసింగ్, ఎం.శ్రీనివాసరావును ఈ మహాసభ ఎన్నుకుంది. రాష్ట్ర కార్యదర్శి బి.రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణ, కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కమ్మ మహాజన సంఘం అధ్యక్షుడిగా రవీందర్‌నాథ్

ఇల్లెందు, డిసెంబర్ 1: ఇల్లెందు కమ్మ మహాజన సంఘం అధ్యక్షుడిగా ఉప్పుగండ్